1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 6 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

ఫుట్ పాత్ లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మునిసిపల్ అధికారుల అవినీతి, అలసత్వం వల్లే కబ్జాలు.

నో పార్కింగ్ స్థలంలో రోడ్డుపై వాహనాలు పెట్టి రోడ్డును కబ్జా చేస్తున్న వ్యాపారస్తుల పై ట్రాఫిక్ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 05

ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లను ఆక్రమించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో బుధవారం డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో ఫుట్ పాత్ లను ఏర్పాటు చేశారని అవి పూర్తిగా అక్రమాలకు గురయ్యాయని వీటిని పోలీసులు, మున్సిపల్ అధికారులు వెంటనే తొలగించాలని వారు కోరారు. ప్రజల నడక కోసం వాకింగ్ ట్రాక్స్ ఫుట్ పాత్ లు ఏర్పాటు చేస్తే నగరంలో ఇష్టారితిన ఆక్రమణలు చేస్తున్నారని పెద్ద పెద్ద షాపింగ్ మాల్, టీ స్టాల్స్,హోటల్స్, బ్యాంకులు, బట్టల దుకాణాలు, కిరాణా దుకాణాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఇంకా అనేక వ్యాపార వాణిజ్య సంస్థలు కరీంనగర్ నగరంలోని ప్రధాన రోడ్ల వెంబడి ఉన్న వాకింగ్ ట్రాక్ లను పూర్తిగా ధ్వంసం చేసి వాటిపై సిమెంట్ వేసి వారు దర్జాగా రహదారిని నిర్మించుకున్నారని వారిపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని వారు ఆరోపించారు. పెద్ద వ్యాపారులు రోడ్డుపై వాహనాలు పెడితే కనీసం ట్రాఫిక్ పోలీసులు పట్టించుకునే పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన కూరగాయల మార్కెట్, గంజి,టవర్ సర్కిల్, రాజీవ్ చౌక్, సివిల్ హాస్పిటల్ రోడ్డు, కోర్టు రోడ్డు, కమాన్ రోడ్, గీతా భవన్ రోడ్డు లలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో పూర్తిగా వాకింగ్ ట్రాక్ లు కనబడకుండా పోయాయని పెద్ద పెద్ద వ్యాపారులు కబ్జాలు చేస్తే పట్టించుకోని మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు చిన్న వ్యాపారులపై జులుం చూపిస్తున్నారు తప్ప పెద్ద వ్యాపారుల పట్ల ఎందుకు మెతక వైఖరి వహిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది మున్సిపల్ అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటై పార్కింగ్ స్థలాలు లేకున్నా రోడ్డుపై వాహనాలు పెట్టిన రోడ్డు పై ఇష్టం వచ్చినట్టు వారి సమానులు పెట్టిన గాని మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం చూస్తుంటే నగరంలో అధికారులు ఎంత అవినీతికి పాల్పడుతున్నారో అర్థం అవుతుందన్నారు.

మున్సిపల్ కమిషనర్ వెంటనే ఈ వాకింగ్ ట్రాక్స్ ను కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా కేసులు నమోదు చేసి వాటిని ప్రజలు నడిచేందుకు అందుబాటులోకి తీసుకురావాలని, పార్కింగ్ స్థలాలు లేకున్నా రోడ్డుపై పార్కింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతి రోజు ఏరియా కొక అధికారిని, మున్సిపల్, ట్రాఫిక్ సిబ్బందిని నియమించి స్పెషల్ డ్రైవ్ చేయాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు హెచ్చరించారు.

ఇకపై ఛాట్ జీపీటీ, డీప్ సీక్ వాడకాన్ని ఆపాలి

- అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు ఇకపై ఏఐ సాధనాలను ఉపయోగించటం మానుకోవాలి
- ఇక ఇప్పటికే భారత ప్రభుత్వం సొంత ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించేందుకు సన్నాహాలు
- ఆర్థికశాఖ ఆదేశించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు
- ఇప్పటికే ఇటలీ, ఆస్ట్రేలియా వంటి కొన్ని దేశాలు చైనాకు చెందిన డీప్ సీక్ వాడకంపై నిషేధాజ్ఞలు జారీ

58: 42 వాటానే తేల్చి చెప్పిన కేంద్రం

- మొండిగా వ్యవహరిస్తే ఫలితం లేదు
- కోర్టుకు వెళ్లినా జాప్యం తప్ప మరేమీ ఉండదు
- తెలుగు రాష్ట్రాలకు కేంద్రం మొట్టికాయలు
- పట్టువిడుపు ధోరణి ప్రదర్శించాలని రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం హితవు



న్యూఢిల్లీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయి దశాబ్ద కాలం దాటింది. అయినా సరే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాల ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఎడతెగని పేచీ నెలకొంది. రాష్ట్రాలు, విభజన వ్యవహారాలపై నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే కేంద్ర హోంశాఖ ఈ అంశంపై పలుమార్లు అనేక సమావేశాలు నిర్వహించినా ఫలితం లేకపోయింది.కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన హైలెవెల్ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్, తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సహా రెండు రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు ఈ - మిగతా3లో

మెట్ పల్లి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక సిఐ నిరంజన్ రెడ్డి కి ఘన సన్మానం

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి ఫిబ్రవరి 05 :మెట్ పల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఇండియన్ పోలీస్ మెడల్ స్వీకరించిన నేపథ్యం లో విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పోహార్ తుకారాం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఇందులో భాగంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం తో పాటు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్ టౌన్ అధ్యక్షులు అరిగెల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, సహాయ కార్యదర్శి ముక్క నరేష్ , బెజ్జారపు మురళి, మధు, రాంగోపాల్ ,వివేక్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

గురువుల పాత్ర వెలకట్టలేనిది

-మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి ఫిబ్రవరి 05 : సమాజంలో గురువుల పాత్ర వెలకట్టలేనిది అని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్ పల్లి పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీఐ నిరంజన్ రెడ్డిని బుధవారం సన్మానించారు. ఇటీవల ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం పట్ల రిటైర్డ్ ఉద్యోగులు అభినందనలు తెలిపారు. అనంతరం సీఐ మాట్లాడుతూ తాను ఈ ఉన్నత మైన స్థాయిలో ఉన్నానంటే, ప్రతిష్టాత్మకమైన అవార్డుకు అందుకుంటున్నానంటే దానికి ఎంతో మంది మీ లాంటి గురువులే కారణమన్నారు. ఈ సన్మాన కార్యక్రమం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.

కేసీఆర్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 05 :తెలంగాణ శాసనసభలో మరియు శాసన మండలిలో తమను బిఆర్ఎస్ పార్టీ విప్ లుగా నియమించిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మరియు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత శ్రీ కేసీఆర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో, పార్టీ ఆదేశాలను పాటిస్తూ పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేస్తామని తెలిపారు. అలాగే, పార్టీ నాయకత్వం తమకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, పార్టీ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ తిరిగి రాష్ట్రంలో మళ్లి బిఆర్ఎస్ అధికారం చేపట్టే దిశగా తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ లని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత

షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 05: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జగిత్యాల అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)బి.ఎస్.లత బుధవారం రోజు కోరుట్ల లోని ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ లని పరిశీలించారు. ఈ నెల 27 న జరగబోయే మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియని నిర్వహించేందుకు గాను తగిన ఏర్పాట్ల కోసం కోరుట్ల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిక చేసిన 225, 226, 227, 228 నాలుగు పట్టభద్రుల పోలింగ్ స్టేషన్ లను 142 ఉపాధ్యాయుల పోలింగ్ స్టేషన్ ను సందర్శించి తగు సూచనలు చేశారు, ఈ పర్యటనలో అడిషనల్ కలెక్టర్ బీ.ఎస్.లత (రెవెన్యూ) తో పాటు ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ కిషన్ , గిర్ధవార్ రాజేందర్ రావు ఉన్నారు.

డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 05 : సర్వే నెంబర్ 329/1, & 307,335 గాజుల రామారం నందు అధికార పార్టీ నేత అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ భూమి ఆక్రమణ మరియు అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గాజుల రామారం డివిజన్ సర్వే నెంబర్ 329/1,307 కుత్బుల్లాపూర్ మండలం నందు గత ఆరు నెలలుగా అధికార పార్టీ చోటా నేత తమ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూములు గతంలోనే కొంత కబ్జా అయి కొన్ని చిన్న చిన్న నిర్మాణాలు మాత్రమే ఉండేవి, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చోటా నేత అధికార పార్టీ పెద్ద పెద్ద నాయకుల పేర్లు చెప్పి సర్వే నెంబర్ 329/1, చింతల్ చెరువు పక్కనే బఫర్ జోన్ మరియు ప్రభుత్వ స్థలంలో దాదాపు 45 చిన్నచిన్న నిర్మాణాలు చేపట్టి లక్షలాది రూపాయలకు పేద ప్రజలకు అమ్మడం గత ఆరు నెలలుగా జరుగుతుందని అంతే కాకుండా ఈ ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని వెంచర్ వేసి ప్లాట్లు చేసి అమ్మడమే కాకుండా అనుమతులు లేని ఆక్రమించుకున్న చిన్న చిన్న నిర్మాణాల కు విద్యుత్ స్తంభాలు మరియు మీటర్లు ఏ విధంగా మంజూరు చేశారో తెలియని పరిస్థితి అని అన్నారు అదే విధంగా సర్వే నెంబర్ 307 (ఇన్కమ్ సెంటర్ గోడ నానుకొని) రజనీయా కన్స్ట్రక్షన్ పక్కన 5 ఎకరాల ప్రభుత్వ స్థలం ఆక్రమించుకొని గతంలో 2023 నిర్మాణాలు ఉండేవి కానీ దాదాపు 50 ఫీట్ల లోతు గత ఆరు నెలల కాలంలో పూర్తిగా మట్టితో నింపడం కాకుండా వాటిని అమ్మకానికి అంత సిద్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ చోటా నేత కాంగ్రెస్ పార్టీ నేత సర్వే నెంబర్ 329/1 లో మరియు రెజీనియా పక్కన మట్టితో పూడ్చి చిన్న చిన్న ఆరు నిర్మాణాలు కొత్తవి చేయడమే కాకుండా పూర్తిగా వెంచర్ వేసి ప్లాట్లు గా చేసి అమ్మకానికి అంతా సిద్ధం చేయడం జరిగింది. ఈ ఐదు ఎకరాల స్థలానికి కరెంటు స్తంభాలు, వైర్లు, మీటర్లు, విద్యుత్ అధికారులు ఏర్పాటు చేయడం బహు విచిత్రంగా ఉందని ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ చోటా నేత కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ/రాష్ట్ర స్థాయి నేతల పేర్లు చెబుతూ, దాదాపు పది ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఆక్రమణ అక్రమ నిర్మాణం అమ్మకాలు మరియు మట్టితో పూడ్చడం పై తక్షణమే పూర్తి స్థాయిలో పరిశీలించి, క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా ప్రభుత్వ భూమిని కాపాడడానికి నోటీస్ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని మరియు ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని కోర్టులో కేసు వేసిన వాటిపై సరైన కౌంటర్ నమోదు చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరారు

అంతే కాకుండా సర్వే నెంబర్ 307 మద్దెల చెరువు ఆనుకొని గతంలో నామమాత్రం కూల్చివేతలు చేసిన మళ్లీ కాంపౌండ్ వాల్ నిర్మాణాలు చిన్న చిన్న ఇండ్ల నిర్మాణాలు మళ్ళీ చేసుకోవడం జరిగింది.. అంతేకాకుండా మద్దెల చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్ నిర్మాణాలకు కావాల్సిన విధంగా పూర్తిగా మట్టితో నింపి వేయడమే కాకుండా మళ్లీ నిర్మాణాలు చేయడానికి సిమెంటు డస్టర్ ను తరలించిన దృశ్యాలు అక్రమ నిర్మాణాలకు సూచికంగా కనిపిస్తున్నాయని కావున తక్షణమే మద్దెల చెరువు ఎఫ్ టి. ఎల్ బఫర్ జోన్ నన్ను ఆక్రమణలు పూర్తిస్థాయిలో తొలగించి బోర్డు నాటినమై కాకుండా చెరువు నానుకొని మట్టితో పూడ్చి వేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమిని ఫెన్సింగ్ రక్షించి ప్రజావసరాల కు వినియోగించాలని కోరారు

సర్వే నెంబర్-329/1,307 ఇంకాయ్స్ సెంటర్ నాను కొని దాదాపు 10 ఎకరాలు ఆక్రమణ అక్రమ నిర్మాణాలు మట్టితో పూడ్చి వేస్తున్న కాంగ్రెస్ పార్టీ చోటా నేతపై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ ఆక్రమణలు కూల్చివేసి ప్రభుత్వ భూమి కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని

సర్వే నెంబర్ 335, 308 మద్దెల చెరువు మరియు ప్రభుత్వ భూమిలో మళ్లీ ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు కూల్చివేసి మరియు ప్రభుత్వ భూమిని చెరువులు మట్టి నింపుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని

329/1, 335,307 ప్రభుత్వ భూముల ఆక్రమణ అక్రమంగా మట్టి నింపి అక్రమ నిర్మాణాలకు విద్యుత్ అధికారులు విద్యుత్ కనెక్షన్స్ మీటరు ఇవ్వడం పై తక్షణమే చర్యలు తీసుకొని కరెంటు తొలగించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు

"న్యాయవాదుల రక్షణ చట్టం" తెస్తామని బాండ్ పేపర్ రాసిచ్చే ఎమ్మెల్సీ అభ్యర్థికే ఓట్లు వేస్తాం

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న న్యాయవాదుల సమస్యల పై ప్రభుత్వాలు పరిష్కరించేలా ఎమ్మెల్సీ అభ్యర్థులు పోరాడాలి.

చట్టాలు అమలు చేసే చట్టసభల్లో టీచర్స్ ఎమ్మెల్సీ ఉన్నట్టే "అడ్వకేట్స్ ఎమ్మెల్సీ" ఉండే విధంగా చట్టం తేవాలి

బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 05 : ప్రస్తుతం జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వివిధ పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు దీర్ఘకాలంగా పెండింలో ఉన్న న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, అలాగే "న్యాయవాదుల రక్షణ చట్టం" తెస్తామని హామీ ఇస్తూ బాండ్ పేపర్ రాసిచ్చే ఎమ్మెల్సీ అభ్యర్థికే న్యాయవాదుల ఓట్లు పడుతాయని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థులను డిమాండ్ చేసారు. నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదుల పై దాడులు, హత్యలు జరుగుతున్నా కూడా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని దీనికి అడ్డుకట్ట వేయాలంటే "అడ్వకేట్స్ ప్రొటెక్షన్ ఆక్ట్" ను తక్షణమే తీసుకురావాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. అలాగే ఉపాధ్యాయుల కోసం టీచర్స్ ఎమ్మెల్సీ ఉన్నట్టు, స్థానిక సంస్థల ప్రజా ప్రతి నిధులకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉన్నట్టు, చట్ట సభల్లో చట్టాల పై పూర్తి అవగాహన ఉన్న న్యాయవాదులకు కూడా న్యాయవాదుల ఎమ్మెల్సీని కూడా ప్రవేశపెట్టేందుకు చట్టం తీసుకురావాలని, దీని పై ఎమ్మెల్సీ అభ్యర్థులు గళం విప్పాలని బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. ఇదే కాకుండా ఆర్థికంగా వెనుకబడి కొత్తగా ప్రాక్టీస్ కు వచ్చే జూనియర్ న్యాయవాదులకు స్టయిఫండ్ పదివేల రూపాయిలు ఇచ్చే విధంగా, అలాగే జూనియర్ న్యాయవాదులకు ఆఫీస్ లు పెట్టుకునేందుకు బ్యాంకులు లోన్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఖర్చులతో జూనియర్ న్యాయవాదులకు చట్టాల పై ఆవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సెమినార్ లు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని, వీటితో పాటు న్యాయవాది మరణిస్తే ఇప్పుడున్న వెల్ఫేర్ ఫండ్ ఆరు లక్షల రూపాయలను ఇరవై లక్షలకు పెంచాలని, దీనికి ప్రభుత్వం వేయి కోట్ల నిధులు అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ కు కేటాయించాలని, అలాగే న్యాయవాదులకు గృహ సముదాయం ఉండేలా "రాష్ట్ర అడ్వకేట్స్ హౌసింగ్ సొసైటీ" ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల్లో అడ్వకేట్స్ కాలనీలు ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి న్యాయవాదులు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు పనుల కోసం వెళ్లేవారికి అక్కడి వసతి ఉండేలా "అడ్వకేట్స్ గెస్ట్ హౌస్" ను ఏర్పాటు చేయాలని, అలాగే న్యాయవాదులకు ఇప్పుడున్న హెల్త్ ఇన్సూరెన్సు ను రెండు లక్షల రూపాయల నుండి ఇరవై లక్షలకు పెంచడమే కాకుండా న్యాయవాదుల తల్లితండ్రులను కూడా ఈ పాలసీ క్రింద చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని, అలాగే న్యాయస్థాన సముదాయంలో న్యాయవాదులు, కక్షిదారులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని హంగులతో మౌళిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వమే ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థులు గళం విప్పి న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడి తెచ్చి న్యాయవాదుల సమస్యల పై పోరాడాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులను కోరారు.

తేరే బాప్ అంటూ రెచ్చిపోయిన ఖర్గే

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో తన ప్రసంగానికి బీజేపీ ఎంపీ, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ కుమారుడు నీరజ్ శేఖర్ అడ్డుపడటంతో ఒక్కసారిగా సహనం కోల్పోయారు. "నేను మీ తండ్రి సమాకాలికుడిని. ఇంకా నువ్వు చిన్నపిల్లాడిడివే. కూర్చో" అని ఖర్గే గద్దించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చలో ఖర్గే మాట్లాడుతూ, అమెరికా డాలర్‌తో రూపాయి విలువ పడిపోయిందని అన్నారు. వెంటనే నీరజ్ శేఖర్ ఆయన ప్రసంగానికి అడ్డుపడటంతో ఖర్గే ఒక్కసారిగా సహనం కోల్పోయారు. "నేను మీ తండ్రి (తేరేబాప్) సమకాలికుడిని. నువ్వేం మాట్లాడతావు? షట్ అప్ అండ్ సిట్" అని మండిపడ్డారు. దీంతో సభలో గందరగోళం తలెత్తింది. చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖడ్ వెంటనే ఇరువర్గాలను శాంతపరచేందుకు ప్రయత్నించారు. చంద్రశేఖర్ ఈ దేశంలోనే పెద్ద నాయకులలో ఒకరని, ఆయన గౌరవానికి కొలమానాలు లేవని అన్నారు. మాజీ ప్రధానిపై ఖర్గే చేసిన సంబోధనను ఉపసంహరించుకోవాలని కోరారు. దివంగత చంద్రశేఖర్, తాను కలిసి ఒకేసారి అరెస్టు అయ్యామని, ఆ కారణంగానే మీ తండ్రి నా సమకాలికుడని చెప్పానని ఖర్గే వివరణ ఇచ్చారు. దీనిపై ధన్‌ఖడ్ స్పందిస్తూ, మీరు 'ఆప్‌కే బాప్' అనడాన్ని సమర్థించుకుంటున్నారా? మరొక గౌరవ సభ్యుడితో మాట్లాడుతూ మీరు 'ఆప్ కే బాప్' అనడం సరికాదు. దయచేసి మీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోండి అని మరోసారి ఖర్గేను కోరారు. దీనిపై ఖర్గే తిరిగి మాట్లాడుతూ, ఎవరీ అవమానించడం తన అలవాటు కాదని, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ఎన్నోసార్లు బీజేపీ అవమానించిందని గుర్తు చేశారు. స్నానం చేసేటప్పుడు రైన్‌కోట్ వేసుకుంటారని, ఆయన మాట్లాడరని, ప్రభుత్వాన్ని నడపలేరని ఎన్నోసార్లు సభ్యులు వ్యాఖ్యలు చేశారని, కానీ మన్మోహన్ మాత్రం దేశ ప్రయోజనాల దృష్ట్యా మౌనంగా ఉండిపోయారని అన్నారు. మౌని బాబా అని పిలిచినా ఆయన మాట్లాడలేదని, వ్యక్తులను అవమానపరచడం బీజేపీ అలవాటు అయితే, అవమానాలను భరించే అలవాటు తమదని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ మాజీ ఎంపీ అయన నీరజ్ చంద్రశేఖర్ 2019లో బీజేపీలో చేరారు. సోషలిస్ట్ అగ్రనాయకుల్లో ఒకరైన ఆయన తండ్రి చంద్రశేఖర్ 1990 అక్టోబర్ నుంచి 1991 జూన్ వరకూ ఆరు నెలలు దేశ ప్రధానిగా సేవలందించారు.

అవినీతిని బయిటపెట్టినందుకు ఐపీఎస్ పై హత్యాయత్నం

చెన్నై : ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చిన సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం సంచలనంగా మారింది. తనను హతమార్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె డీజీపీకి రాసిన లేఖ వెలుగులోకి రావడంతో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. తమిళనాడు జరిగిన ఈ ఘటనపై రాజకీయ దుమారం రేగుతోంది. డీజీపీ శంకర్ జివాల్‌కు అడిషినల్ డీజీపీ కల్పనా నాయక్ రాసిన లేఖ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతేడాది జులై 29న చెన్నై నగరంలోని తన కార్యాలయం మంటల్లో కాలిబూడిదయ్యిందని, ఇది ప్రమాదవశాత్తూ జరిగింది కాదని ఆ లేఖలో ఏడీజీపీ పేర్కొన్నారు.తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంగా అనుమానిస్తున్నట్లు ఆమె ఆరోపించారు. పోలీసు శాఖలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, జైలువార్డెన్లు, ఫైర్ సిబ్బంది ఉద్యోగాల భర్తీలో జరిగిన అవకతవకలను బయటపెట్టిన కొద్ది రోజులకే ఈ ఘటన జరిగిందని సీనియర్ ఐపీఎస్ అధికారిణి లేఖలో తెలిపారు. కోర్టు ఉత్తర్వులను అధిగమించి ఎంపిక ప్రక్రియను అడ్డుకుని.. దానివల్ల జరగబోయే అప్రతిష్ట నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడానని చెప్పారు. అదే తన ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టిందని కల్పనా నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన రోజున కొద్ది నిమిషాలకు ముందు కార్యాలయానికి తాను వెళ్లుంటే ప్రాణాలు పోగొట్టుకునేదాన్ని అని చెప్పారు. ఉద్యోగాల ఎంపిక తన ఆమోదం లేకుండానే జరిగినట్లు ఆమె ఆరోపించారు.ఓ సీనియర్ పోలీసు అధికారి ప్రాణాలకే భద్రత లేనప్పుడు, సాధారణ పోలీసుల పరిస్థితి ఏంటి? అని నాయక్ ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన 15 రోజుల తర్వాత ఆగస్టు 15న తాను డీజీపీకి లేఖ రాశానని, దాని ప్రతులను హోంశాఖ కార్యదర్శి, చెన్నై పోలీస్ కమిషనర్‌కు కూడా పంపినట్లు చెప్పారు. తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంపై విచారణ జరపాలంటూ ఆరునెలల కిందటే ఆదేశించినప్పటికీ నివేదిక ఇంకా బయటపెట్టలేదన్నారు.అటు, ఏడీజీపీ కల్పనా నాయక్ ఆరోపణలపై డీజీపీ వివరణ ఇచ్చారు. ఆమె ఆఫీసులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం వెనుక ఎలాంటి కుట్రలు లేవన్నారు.

తాజా మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి
లావణ్య నర్సింహారెడ్డి, రెడ్డి ని అభినందిస్తున్న వార్డు ప్రజలు

వార్డును ఇంటిలా చూసుకున్న కేసిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి ,ప్రజల సేవకు ఎప్పటికైనా రెడీ

పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ

అభివృద్ధి – సంక్షేమంలో ఆదర్శం అవార్డు

తాజా మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి రెడ్డి ని అభినందిస్తున్న వార్డు ప్రజలు

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 05 హుజురాబాద్ లో ప్రముఖ వాణిజ్య వ్యాపార కూడలి గా పేరున్న సూపర్ బజార్ రోడ్, అంబేద్కర్ చౌరస్తా, పాపారావు బొంద, వివేకానంద చౌరస్తా, పోలీస్ స్టేషన్, డాక్టర్స్, మెడికల్ హబ్, టెలిఫోన్ భవన్, పోస్టు ఆఫీస్, హోటళ్లు, బేకరీ, లాడ్జీలు లాంటి సముదాయాలు కల్గి ఉండి నిత్యం బిజీగా, ఎక్కువ సివిలైజేషన్ ఉన్న ప్రాంతంగా ప్రతినిత్యం గ్రామాల నుండి వచ్చే సందర్శకులతో సందడిగా విరాజిల్లుతున్న పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులో గత మూడు పర్యాయాలు వార్డు సభ్యులుగా, నగర పంచాయతీ సభ్యులు, ప్రస్తుతం మున్సిపల్ లో తాజా మాజీ కౌన్సిలర్ గా ప్రజలకు సేవలను అందిస్తున్న కేసిరెడ్డి లావణ్య – నర్సింహారెడ్డి లకు వార్డులో పార్టీలకు అతీతంగా మద్దతు లభిస్తోంది. గత మూడు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో వరుసగా లావణ్య నరసింహారెడ్డి విజయ దుందుభి మోగిస్తున్నారు. ప్రత్యక్షంగా వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో లావణ్య, పరోక్షంగా అన్ని సేవా కార్యక్రమాల్లో నర్సింహారెడ్డి పాల్గొంటూ, వార్డు అభివృద్ధి, ప్రజల్లో తలల నాలుక లాగా మమేకమై పనిచేస్తున్నారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తూ వార్డులో డ్రైనేజీలు, సీ సీ రోడ్లు, ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛ మంచినీరు, వీధి లైట్లు, ఇంటికో చెట్టు, ఇంటి నుండి చెత్త సేకరణ లాంటి వంద శాతం పనులను పూర్తి చేశారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు, కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, సి ఎం ఆర్ ఎఫ్ ఇప్పించడం లో సఫలీకృతం అయ్యారు. వార్డులో 24 మంది దళిత కుటుంబాలకు దళిత బంధు ద్వారా లబ్ది చేకూరింది. 2014, 2023 లో తెలంగాణ ప్రభుత్వంతో వార్డులో ఉత్తమ సేవలు హరిత హారం, పారిశుద్ధ్య పనుల్లో రెండుసార్లు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. వార్డు సభ్యులు గా ఉన్న సమయంలో నీటి ఎద్దడి ఉన్న పరిస్థితుల్లో కూడా పంచాయతీ నుండి వాటర్ ట్యాంకర్ల ద్వారా ఇంటింటికీ నీటి సరఫరా చేసి శభాష్ అని వార్డు ప్రజలచే అనిపించుకున్నారు. రెండు సార్లు ప్రతి ఇంటికి స్వంత నిధులతో చెత్త బుట్టలు పంపిణీ చేయడం, 2019 లో కరోనా కష్టకాలంలో వార్డుల్లో ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు పడ్డారు. వార్డుల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు వారు చేసిన కృషి మరువలేనిది. వార్డు వ్యాపారులు, ప్రజల సహకారం తో పారిశుద్ధ్య సిబ్బందికి చేయూత అందించారు. సుమారు 110 కుటుంబాలకు ప్రతి కుటుంబానికి ఆసరా గా నిత్యావసర వస్తువులు అందచేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. హరిత హారం లో భాగంగా ఇంటికో మొక్క , వీధిలో చెట్ల పెంపకంలో విజయం సాధించారు. రోడ్లు, డ్రైనేజీ ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. 15 ఏళ్ల లో అన్ని విధుల్లో డ్రైనేజీలు, సి సి రోడ్లు కొత్తవి నిర్మించారు. సూపర్ బజార్ రోడ్డు ఏంతో అస్తవ్యస్తంగా ఉంటే దాన్ని నిర్మాణం లో ఎంతో కృషి చేశారు. తెలంగాణ కేసీఆర్ ప్రభుత్వం లో అప్పటి మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్ తో చర్చించి రోడ్డు ను సుందరంగా తీర్చిదిద్దడం లో వార్డు కౌన్సిలర్ కృషి ఎంతగానో ఉంది. జె కె సంది, వెంకటేశ్వర టాకీస్ రోడ్, వడ్ల కేదారి సంది, పాపారావు బొంద, ఇల్లందుల విధి, పోలీస్ క్వార్టర్స్, జమ్మికుంట రోడ్, ఓల్డ్ సూపర్ బజార్ రోడ్ లలో సి సి రోడ్లు, అన్ని విధుల్లో కొత్తగా డ్రైనేజీలు చేపట్టి కాలనీ వాసుల ప్రశంసలు అందుకున్నారు. ఒక్క రూపాయి లంచం, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా, అవినీతికి తావు లేకుండా నీతి నిజాయితీ తో వ్యవహరించారనే పేరు తెచ్చుకున్నారు. తాము చేసిన కార్యక్రమాలతో ప్రజల్లో మంచిపేరు తెచ్చుకోవడం గమనార్హం. అందరితో సన్నిహిత సంబంధాలు కొనసాగించడం, వారి కష్టసుఖాల్లో భాగస్వాములు కావడం, ఏ సమస్య ఉన్న అక్కడ ప్రత్యక్షం కావడం, సమస్య పరిష్కారం అయ్యేవరకు శ్రమించడం, అధికారులతో మునిసిపాలిటీ తో మాట్లాడడం పరిష్కరించడం చేశారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులే గాకుండా వ్యక్తి గతంగా కూడా సొంత నిధులు వెచ్చించి అనేక సేవలు అందించారు. పేదలకు ఆపదలో బియ్యం పంపిణీ, ఆర్థిక సహాయం కూడా చేస్తున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి శిబిరం విజయవంతం చేయడం, తెలంగాణ ప్రభుత్వం లో నిర్వహించిన హరిత హారం, పట్టణ ప్రగతి ని వార్డులో సక్సెస్ చేశారు. ప్రతి రోజు వార్డు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందిని ప్రోత్సాహం కల్పించడం, ప్రజలలో ఏమైనా పనులు, సమస్యలు ఉంటే పరిష్కారం దిశగా చూడటం, పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ పరంగా ఎన్నో సమస్యలు ప్రజలకు తలెత్తినప్పుడు వాటి పరిష్కారానికి అహర్నిశలు శ్రమించడం, ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడం లావణ్య %–% నర్సింహారెడ్డి లకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టాయి.

అందరి కృషి తో అభివృద్ధి: కేసిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి

2006 లో గ్రామ పంచాయతీ 11 వ వార్డు సభ్యులుగా, 2014 లో నగర పంచాయతీ ఎన్నికల్లో 13 వ వార్డు సభ్యులు గా, 2019 మున్సిపల్ ఎన్నికల్లో 26 వ వార్డులో కౌన్సిలరు గా గెలుపొందాను. ప్రజల మద్దతు తో మాజీ మంత్రులు కెప్టెన్ లక్ష్మీ కాంతరావు, ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, గతంలో ఉన్న సీఎం లు రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన లో మూడు సార్లు ప్రజలకు సేవలు అందించే అదృష్టం కలిగింది. కేసీఆర్ హయాంలో అన్ని అభివృద్ధి, పింఛన్లు, దళిత బంధు, మిషన్ భగీరథ మంచి నీటి ఎద్దడి లేకుండా చేయడం, డ్రైనేజీలు, సి సీ రోడ్లు లాంటివి చేపట్టి మున్సిపాలిటీ లొనే 100 శాతం పనులు పూర్తి చేసుకున్న 26 వార్డు గా గుర్తింపు తెచ్చుకున్నాం. మాజీ ప్రజా ప్రతినిధులుగా ఉన్న మాజీ సర్పంచ్ లు, మాజీ చైర్మన్ లకు కృతజ్ఞతలు తెలిపారు మూడుసార్లు గెలిపించిన ప్రజలు మాకు దేవుళ్ళ తో సమానంగా భావిస్తున్నామని మరోసారి అవకాశం వస్తే మరింత అభివృద్ధి కి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ

దుబాయిలో అనిల్ ఈరవత్రి ప్రకటన

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 05: గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, వారి సంక్షేమానికి సీఎం ఏ. రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని యూఏఈ పర్యటనలో ఉన్న మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి అన్నారు. బర్ దుబాయి లోని శ్రీ హోటల్ వద్ద మంగళవారం రాత్రి తెలంగాణ ప్రవాసీయులు అనిల్ కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన సందర్భంగా ఆయన కార్మికులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సుతారి సత్యం, నంగి దేవేందర్ రెడ్డి, మంద భీం రెడ్డి, ఎస్. వేణు, గడ్డం శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు లో ప్రథమ బహుమతి పొందిన పాకాల యశ్వంత్ రెడ్డి కి ప్రశంసల వెల్లువ

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 05: మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థాయి బహుమతి పొందిన పెద్ద పాపయ్య పల్లి గ్రామం ఉన్నత పాఠశాలకు చెందిన పాకాల యశ్వంత్ రెడ్డిని ఆ పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనురాధ విద్యార్థిని అనునిత్యం గైడ్ చేసి మండల స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిపిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు ఆవుల పద్మశ్రీ ని ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుగుణ, ఆవుల పద్మశ్రీ, బేతి తిరుపతి రెడ్డి,మందుల వెంకట రమణారెడ్డి, మావిడాల సతీష్ కుమార్, ఎర్రి శ్రీనివాస్ రెడ్డి, మంద రమేష్ బాబు,దూడ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో కార్మిక రైతు సంఘాల నిరసన

షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 05: నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవడంతో పాటు బడ్జెట్ లో కార్మిక సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని అలాగే మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ జనార్ధన్ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కొల్లూరి రాజయ్య లు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు తో పాటు మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అలాగే కనీస వేతనం 26 వేలు నిర్ణయించి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని గ్యారెంటీ చేయాలని కార్మికులకు 8 గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. గడిచిన పది సంవత్సరాల కాలంతో పాటు మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని దుయ్యబట్టారు. సంపన్న వర్గాలకు దేశ సంపదను సహజ వనరులను ఉత్పత్తులను అటవీ సంపదను దోచి పెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మంగ నర్సింహులు కేమిడి ఉప్పలయ్య ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మామిడాల సోమయ్య జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడవయ్య ఉపాధ్యక్షుడు చిరబోయిన రాజయ్య జిల్లా నాయకులు పి రాఘవ రెడ్డి ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పద్మ సుదర్శన్ గడ్డం నాగరాజు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అరుణోదయ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్ చిరబోయిన కొమురయ్య తెడ్డు ఆంజనేయులు ఎంఏ ఇక్బాల్ వడ్డేమాన్ బాలరాజు వరిమడ్ల శ్రీనివాస్ కొమ్మిడి గోపాల్ రెడ్డి కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి గోవింద్ పరమేష్ నమిలి అంజిబాబు బుడిగే సిద్ధులు చిరబోయిన బాలయ్య పర్మెండ్ల బాబు కొమ్మిడి నర్సింహులు కొమ్మిడి గాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుల గణన ప్రకారంగా
బీసీలకు రిజర్వేషన్ లు ప్రకటించాలి

ఆర్డీఓ కు వినతి పత్రం అందజేసిన బీసీ హక్కుల సాధన సమితి

షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 05: రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కుల గణన ప్రకారంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి నర్సంపేట పట్టణ కన్వీనర్ మహాదేవుని జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బీసీల హక్కుల సాధన,పరిరక్షణ కోసం పట్టణంలోని అమరవీరుల స్థూపం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నర్సంపేట ఆర్డీఓ ఉమా రాణి కి అందజేశారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కుల గణన పట్ల జరిగిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో బీసీలు 56 శాతం ఉన్నారని ప్రకటన చేసి రిజర్వేషన్ అమలు చేయకుండానే చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ ప్రకారం 56 శాతం అమలు చేయాలని కోరారు. గతంలో ఎన్నికలకు ముందు కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన అన్నారు. అలాగే అసెంబ్లీలో 56 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తూ తీర్మానాలను కేంద్రానికి పంపాలని సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం గానే కుల గణన తీసుకున్న కేంద్రం ప్రభుత్వం ఇప్పటికీ కుల గణన పట్ల దశాబ్దాలు గడిచినా పట్టింపు లేదని ఆరోపించారు.దీంతో దేశ వ్యాప్తంగా చేపడుతున్న విద్య ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల్లో బీసీ వర్గానికి తీరని నష్టం జరుగుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. కులగణన చేపట్టకుండా నే 2019 సంవత్సరంలో కేంద్రం ప్రభుత్వం అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లు ఆమోదం తెలిపిందని దీంతో ఇటు తెలంగాణ రాష్ట్రంలో అటు కేంద్రం పరిధిలో బీసీలు అన్నీ విధాలుగా హక్కులు కోల్పోతున్నారని వాపోయారు.ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా కుల గణన పట్ల సర్వే చేపట్టి పార్లమెంట్ లో ఆమోదం తెలుపాలని కేంద్రాన్ని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల హక్కులు, రిజర్వేషన్ల కోసం చర్యలు తీసుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అందుకోసం నర్సంపేట డివిజన్ పరిధిలోని అన్ని బీసీ సంఘాలు ఒక్కతాటిపై నడిచి మన హక్కులను సాధిస్తూ బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోక్ కన్వీనర్ ఒర్సు సాంబయ్య, ఆకారపు మోహన్, షేర్ల శ్రీనివాస్, కూచన రవీందర్,ఇల్లందుల సాంబయ్య, వెంకన్న , అనూష అరుణ పద్మ స్వప్న రాజు తదితరులు పాల్గొన్నారు.

పుల్ల ఫ్యామిలీస్ చారిటీ ఆధ్వర్యంలో డప్పు కళాకారులకు డప్పుల పంపిణీ

షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 05: హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ప్రాంగణం లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ లక్ష డప్పులు వేల గొంతులు పిలుపు మేరకు పుల్ల ఫ్యామిలీస్ చారిటీ సంస్థ ఆధ్వర్యంలో కమలా పూర్ మండల గ్రామాల డప్పు కళాకారులకు మూడు వందల డప్పులు పంపిణీ చేశారు తరువాత బస్టాండ్ నుండి డిర్.బీర్.అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులతో భారీ ర్యాలీ తీసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ చైర్మన్ పుల్ల శ్రీనివాస్, రిటైర్డు ఎసిపి పుల్ల సంజీవ్, గాయకులు మిట్టపల్లి సురేందర్, సీనియర్ నాయకులు పుల్ల కొమురయ్య, పుల్ల కిషన్, పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్, పుల్ల వినోద్ కుమార్, పుల్ల కుమార్ పిహెచ్ డీ. పుల్ల రాజేష్, పుల్ల రాజు, మరియు అన్ని గ్రామాల నుంచి డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కమలాపూర్ ఎంజెపి బాలుర ఎక్స్పోజర్ విజిట్

షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 05: కమలా పూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తాడూరి రవీందర్ ఆధ్వర్యంలో పిఎం శ్రీ పథకంలో భాగంగా ఎక్స్పోజర్ విసిట్ నిర్వహించారు. 700 మంది విద్యార్థులతో 12 బస్సుల్లో వరంగల్ నగరంలోని వెయ్యి స్తంభాల గుడి, జంతు ప్రదర్శనశాల, కాకతీయుల కోటలోని కుష్ మహల్, కుడా పార్కు, లేజర్ షో సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తాడూరి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన తో పాటు చారిత్రక కట్టడాలు జంతువుల జీవన విధానాల గురించి తెలపడం కోసం పీఎం శ్రీ పథకంలో భాగంగా ఈ ఎక్స్పోజర్ విజిట్ ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలలో ఉన్న చారిత్రక కట్టడాల గురించి ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవడంతో మరింతగా అభ్యాసన కు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ మంగా, డిడబ్ల్యూ సరిత, హెల్త్ సూపర్వైజర్ దీప ఎన్సిసి ఏఎన్ఓ విజయ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి ఫిబ్రవరి 05: శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటి పాముల గ్రామానికి చెందిన బుజ్జమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకు పోగా, బీరం రాజశేఖర్ రెడ్డి, రాజా గౌడ్,వెంకటయ్య చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రఘు యాదవ్, వెంకటేష్ గౌడ్, చక్రవర్తి, వేణు, భాస్కర్,హరికృష్ణ,ధర్మరాజు, ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన అడ్డగూడూరు ఎంపీడీవో శంకరయ్య

(షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి05): అడ్డ గూడూరు మండల పరిధిలోని మంగమ్మ గూడెం బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన అడ్డ గూడూరు ఎంపీడీవో శంకరయ్య పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ షెడ్,శానిటేషన్ మరియు భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజీనా చౌదరి, ఎంపీఓ ప్రేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

కుషాయిగూడ నూతన సిఐ ను మర్యాద పూర్వకంగా కలిసిన భారాస గొల్లూరి అంజయ్య

షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 05: ఉప్పల్ నియోజకవర్గం రాచకొండ పోలీస్ కమిషనరేట్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎల్ భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య అనంతరం ఆయన పలు అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు బారాస పార్టీ నాయకులు పాల్గొన్నారు

సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులుగా గుండారపు కృష్ణారెడ్డి ఎన్నిక

జిల్లా రెడ్డి కుల బాంధవులకు అందుబాటులో వుండి సేవ చేస్తా

షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 05: రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులుగా ఎల్లారెడ్డి పేటకు చెందిన గుండారపు కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రెడ్డి కుల బాంధవులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు. వారి సమస్యలను నా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుని పదవికి ఆరుగురి మధ్య పోటీ ఏర్పడగా జిల్లా ముఖ్య నాయకులు చొరవతో గుండారపు కృష్ణారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కృష్ణారెడ్డి ప్రస్తుతం ఎల్లారెడ్డి పేట ఫ్యాక్స్ చైర్మెన్ గా కొనసాగుతున్నారు. ఆయన ఎన్నిక పట్ల ఎల్లారెడ్డి పేట మండల రెడ్డి సంఘం నాయకులు,రెడ్డి కులస్తులు, బందు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

మహాదేవ్ పూర్ స్మశాన వాటిక సమీపంలో బలిజ చంద్రయ్య ఉరి వేసుకుని ఆత్మహత్య

షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 05: జనగామ జిల్లా రఘునాథ్ పల్లి గ్రామానికి చెందిన బలిజ చంద్రయ్య తన భార్య లేకపోవడం తో ఒంటరి జీవితాన్ని భరించలేక మహాదేవ్ పూర్ స్మశాన వాటిక సమీపంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు సుమారు అతని వయసు 65 సంవత్సరాలు ఉంటుందని అతని కొడుకు బలిజ జితేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవ్ పూర్ ఎస్సై కే పవన్ కుమార్ తెలిపారు

కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకే అనుకూలం

-పేదలకు, కార్మికులకు ఉపయోగపడని కేంద్ర బడ్జెట్

ఎఐసిటీ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కామ్రేడ్ కర్ర దానయ్య

షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 05: ఎఐసిటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మియాపూర్ డివిజన్ లోని దీప్తి శ్రీనగర్ వెల్లే కూడలిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎ ఐ సి టి యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్ర దానయ్య మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్మిక ప్రజా వ్యతిరేకంగా ఉందని ప్రైవేటీకరణ కు ఊతమిచ్చేలా విదేశీ కంపెనీలకు పెంచే విధంగా బడ్జెట్ ఉన్నదని, ఆదాయం పెరగాలంటే కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని,రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26 వేల రూపాయల కనీస వేతనం గురించి బడ్జెట్ లో లేకపోవడం దుర్మార్గం అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్న 60 శాతం జనాభా రైతులకు కార్మికులకు ఉపయోగ లేని బడ్జెట్, ఇది ముమ్మాటికి కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆదాయం పెంచకుండా ,నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపకుండా, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడకుండా, మరి ఏ విధంగా ఉందంటే జరగబోయే ఎన్నికలు దృష్ట్యా ఢిల్లీ, బీహార్ లాంటి రాష్ట్రాల్లో ఉన్న ఉద్యోగుల ఓట్ల కోసమే దృష్టి పెట్టుకుని 12 లక్షల లోపు వారికి ఇన్కమ్ టాక్స్ రద్దు అనే నిర్ణయాన్ని తీసుకున్నారని ,దీనివల్ల ఒరిగేది ఏమీ లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక,పేద ప్రజల అనుకూలంగా బడ్జెట్ ను రూపొందించాలని, లేని పక్షంలో కార్మిక,ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను సంపదను సృష్టించే కార్మికులను మోసం చేస్తే, తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ప్రజా సంఘాల నాయకులు కార్మికుల,పేద ప్రజల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి (యు పి ఎన్ యం) రాష్ట్ర అధ్యక్షులు మైదం శెట్టి రమేష్, ఏఐఎఫ్డి డబ్ల్యు మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి, ఏఐఎఫ్డి వై రాష్ట్ర నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్ ఎ ఐ సి టి యు గ్రేటర్ హైదరాబాద్ నాయకులు జి శివాని, బి కే నారాయణ, కోడిపాక రాజు, దేవేందర్, రాజు, రాములు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

బీసీలను నయా మోసానికి తెరలేపిన సీఎం

షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 05: కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండలం బుధరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పెంచి, బీసీ లకు 42 శాతం ఇచ్చి ఆ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తానని సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడి తో కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ సభ పెట్టి బీసీల ఓట్లు దండుకుని తీరా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలను నయామోసానిక తెరలేపిందన్నారు. అసెంబ్లీ సాక్షిగా మేము చట్టబద్ధం చేయలేమని చేతులెత్తేసి మా పార్టీ పక్షాన బీసీలకు 42 శాతం ఇస్తామని, ఇతర పార్టీలు కూడా ఇవ్వాలని మరో మోసానికి కాంగ్రెస్ పార్టీ పూనుకుంటున్న విషయాన్ని బీసీ వర్గాలు గమనించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల కోసమే బిసి రిజర్వేషన్ కాకుండా ఈ రిజర్వేషన్ ను చట్టబద్ధత కల్పిస్తే అన్నిట్లో వారికి అవకాశం ఉంటుందన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో సర్పంచ్ ల, ఎంపిటిసి ల పదవుల కోసం కాదు ఈ పంచాయతీ, కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వంద సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం ప్రజలకు అవకాశం ఇవ్వలేదా అని ప్రశ్నించారు. ఇంత వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రాధాన్యత తమ పార్టీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నట్లేనా ? దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, అమలు చేయకుండా ఎలా నమ్మబలికారో వంకర బుద్ధిని ప్రదర్శించి పథకాల్లో కోత విధించారో అవి రుణమాఫీ, రైతు భరోసా, బోనస్,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, కూలీలకు 12000 పథకాలు ఎలా మోసమో "బిసి రిజర్వేషన్" కూడా అదే మోసం గా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో భారీ మోసం గా మిగిలిపోతుందని జోస్యం పలికారు. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ పార్టీ తప్పుడు లెక్కలతో వాళ్ల బండారం బహిర్గతమైందన్నారు.కెసిఆర్ సారథ్యంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ఉన్న నిబద్ధత కాంగ్రెస్ పార్టీ చేసిన కుల గణన సర్వేలో లేదనేది స్పష్టంగాఅర్థమవుతుందని తెలిపారు. ఇది స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న నగ్నసత్యం అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సర్వే వివరాలు ప్రభుత్వ వెబ్సైట్ లో ఉన్నాయని అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ పార్టీ బయటపెడితే దాన్ని అధికార వెబ్సైట్ నుండి గంటలోనే మాయం చేసిన నీచ, నికృష్ట, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేది దీన్నిబట్టి చూస్తే స్పష్టంగా అర్థం అవుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రోజుకు ఒక మాట, పూటకు ఒక వేషంతో వ్యవహరిస్తోందని దీన్ని ప్రజలందరూ గమనించాలని అన్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ విడుదల చేసిన 5000 రూపాయలు మాత్రమే రైతుబంధు కింద రైతులకు ఖాతాలో వేసి చేతులు దులుపుకున్నారు. దీనిలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ 2500 బాకీ పడిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు సీజన్ లకు గాను 15000 బాకీ పడ్డారు. వీటిని బేషరతుగా రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే, ఎన్నికల షెడ్యూలు రాకముందే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు రైతులకు బాకీబడ్డ రూ. 17500 చెల్లించాల్సిందేనన్నారు. రైతులకు డబ్బులు విడుదల చేశాకే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని బిఆర్ ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజా పాలనలో అందరికీ ఇందిరమ్మ ఇండ్లని, సంక్షేమ పథకాలు అని ఊరించి మండలానికి ఒక చిన్న కుగ్రామాన్ని ఎంచుకొని దొంగల వలె తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు పెట్టి ప్రజలను ఊరించి లబ్ధిదారుల పేర్లు చదివి అందరికీ ఇచ్చినట్టు ఫోటోలకు పోజులు ఇచ్చారే.. తప్ప ఒక్క లబ్ధిదారుడికి "మంజూరు పత్రం" ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు.అందరికీ రేషన్ కార్డులని,ఆ జాబితా అంతా తప్పులతడుకో అర్థమైందని చివరికి నా ప్రమేయం లేకుండా నా పేరు కూడా అందులో ఎక్కించి నీచ రాజకీయాలకు పాల్పడ్డ దౌర్భాగ స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. కుల గణన సర్వేలో 55వ నెంబర్ కాలంలో మీకు రేషన్ కార్డు ఉందా..? లేదా..? అని ప్రశ్న ఉంటే దానికి నేను లేదని టిక్ చేస్తే జాబితాలో నా పేరు వచ్చిందన్నారు.దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ సర్వే ఎంత తప్పులతడుకో, ఎంత లోప భూయిష్టంగా ఉందో, ఎంత అబద్ధమో, ఎంత మోసమో స్పష్టంగా అర్థమవుతుంది ప్రజలు గమనించాలన్నారు.

కుల గణన సర్వేలో మీకు రేషన్ కార్డు కావాలా..? వద్దా..? అనే ఆప్షన్ లేనేలేదు. రేషన్ కార్డు లేకుంటే 00 పెట్టమని ఉంది. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ విధానంలో ఎంచుకున్న ప్రొఫార్మ తప్పని స్పష్టంగాఅర్థమవుతుంది.ప్రభుత్వ డ్రామాలో భాగంగానే పథకం ప్రకారమే ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల చేసి కోడ్ ముగిగానే ఇండ్లు ఇస్తాం, రైతుబంధు వేస్తాం, రేషన్ కార్డులు వేస్తాం అంటూ పబ్బం గడుపుకునే విధానమే తప్ప రైతులకు ప్రజలకు మేలు చేసే ఏ ఒక్క కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంచుకునే విధానంలో లేదని ఆరోపించారు.ప్రభుత్వం ఇస్తానన్న వరి ధాన్యానికి బోనస్ ఇంతవరకు దిక్కేలేదు.. పాకాల ఆయకట్టు రైతులకు ఒక్క రూపాయి పడ్డ పాపాన పోలేదన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బోనస్ కింద ప్రభుత్వం 87 కోట్ల రూపాయలు బకాయి పడ్డదని, వడ్లు ఎత్తి రెండు నెలలు అవుతుందని రైతులకు బోనస్ పడకుండా అధికార పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని వాళ్లకు సిగ్గు,శరం ఉంటే బోనస్ విడుదలకు పూనుకోవాలని అన్నారు. వీటన్నింటిని ఇవ్వకుండా సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగే దమ్ముందా ఏ ముఖం పెట్టుకొని గ్రామాల్లో ఓట్లు అడుగుతారని విమర్శించారు. అబద్ధాలకోరుగా "గిన్నిస్ బుక్" రికార్డు సాధించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తయారయింది అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహలక్ష్మి వెంకటనర్సయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,మాజీ జడ్పిటిసీలు బత్తిని స్వప్న-శ్రీనివాస్ గౌడ్ , బాలు నాయక్ ,మాజీ ఎంపీటీసీలు షేక్ సుభాన్ మౌలానా ,సోసైటి డైరక్టర్లు , బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మండల గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికి సన్మానించిన కోరుట్ల బిజెపి పట్టణ శాఖ

షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 05: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన పలువురు బిజెపి నాయకులు బుధవారం ఢిల్లీ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను హైదరాబాదు లోని విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి సన్మానించారు, అదే విధంగా జాతీయ పసుపు బోర్డు చైర్ పర్సన్ గా ఢిల్లీలో పదవీ బాధ్యతలు స్వీకరించి మొట్ట మొదటిసారి తెలంగాణకు విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగా రెడ్డిని విమానాశ్రయంలో కలిసి సన్మానించారు, భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రాచకొండ యాదగిరి బాబుని మరియు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ కులచారి లను విమానాశ్రయంలో స్వాగతం పలికి సన్మానించిన కోరుట్ల పట్టణ బీజేపీ నాయకులు, కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షుడు బింగి వెంకటేష్ తో కలిసి ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, రాచకొండ యాదగిరి బాబు,పట్టణ మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసి లకు 42 శాతం రిజర్వేషన్ పై బిసి నాయకుల హర్షం

షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 05 బిసి గణాంకాల ప్రకారంగా బిసిలకు కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభలో ప్రకటించడం పట్ల బొప్పాపూర్ ఏఎంసి చైర్మన్ సాబేర బేగం గౌస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి బిసి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ బిసి నేతలు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించడం సంతోషకరమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బిసి కుల గణ చేసి రిజర్వేషన్లు ఎత్తివేస్తాడనే ప్రతిపక్షాల అనుమానాలను సిఎం రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి బిసి డిక్లరేషన్ ను నిజం చేశారన్నారు. ముఖ్యమంత్రి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు బిసి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని బీసీ జనాభా లెక్కలు తేల్చిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించినట్టే బీసీ గణాంకాలు తీసి రాష్ట్రంలో బీసీ జనాభా 56 శాతం ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కంచర్ల రాజు, మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆకుల లత, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, రఫిక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు శ్రీనివాస్ ముదిరాజ్ గంట బుచ్చా గౌడు పుల్లయ్య గారి తిరుపతి గౌడు బుచ్చి లింగి సంతోష్ గౌడ్,గుర్రపు రాములు, ఇమామ్ గంట వెంకటేష్ గౌడ్,గంట అంజాగౌడ్,పందిర్ల సుధాకర్ గౌడ్,గుడ్ల శ్రీనివాస్,ఉల్లి ఎల్లం యాదవ్, మిరియాల్ కర్ రాజేష్,శివరాత్రి అనిల్ గండికోట రవి, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల బాధితులకు న్యాయ సహాయం చేస్తున్న కోరుట్ల కు చెందిన వంగల శ్రీనివాస్ మర్రి పల్లి గంగాధర్ న్యాయవాదులు

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 05 : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కోరుట్ల కోర్టులో ప్రాక్టీసు చేస్తున్న పట్టణానికి చెందిన వంగల శ్రీనివాస్ మర్రి పల్లి గంగాధర్ న్యాయవాదులు సైబర్ నేరగాళ్ల వలలో పడి తమ జీవితాలు ఛిద్రం చేసుకుంటున్న డబ్బులు పోగొట్టుకుంటున్న బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అయిన బాధితులకు తమ వంతుగా కాదనకుండా అన్నిరకాల న్యాయ సలహాలు సూచనలను అందిస్తూ బాధితులకు అండగా ఉంటున్నారు అనతి కాలంలోనే చాలా కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా మోసపోయిన బాధితుల తో సైబర్ నేరగాళ్ల అడ్డాలుగా భావించే గుజరాత్ రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో పర్యటించి బాధితులకు న్యాయం జరిగేలా ఆయా రాష్ట్రాల్లోని సైబర్ వింగ్ అధికారులతో చర్చించి బాధితులకు న్యాయం జరిగేలా చేస్తున్నారు ఈ మధ్య కాలంలో రాయికల్ పట్టణానికి చెందిన మామిడాల లక్ష్మి అనే గృహిణి బ్యాంకు ఖాతాలోకి ఏడు నెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తి ఇరువై ఐదు వేల రూపాయలు బదిలీ చేసారు. ఇది తాను గమనించలేదు. ఏడు నెలల క్రితం హఠాత్తుగా బ్యాంకు వారు తన ఖాతా లావాదేవీలు నిలిపివేశారని బ్యాంక్ అధికారులను సంప్రదించగా మీ ఖాతా లోకి బదిలీ అయిన ఇరువై ఐదు వేల రూపాయలు గుజరాత్ రాష్ట్రం లోని రాజ్ కోట్ నగర సైబర్ క్రైమ్ పోలీస్ ఆర్డర్ ప్రకారం ఖాతా నిలిపివేయడం జరిగిందని

తెలియజేసారు. ఇట్టి ఖాతాలో తన సొంత డబ్బులు కూడా ఉండడంతో ఆ గృహిణి ఆందోళనకు గురైంది. జగిత్యాల జిల్లా సైబర్ పోలీసులను సంప్రదించగా వారు రాజ్ కోట్ వెళ్లి వివరణ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పటంతో వారు కోరుట్ల పట్టణానికి చెందిన న్యాయవాదులు వంగల శ్రీనివాస్ మరియు మర్రి పల్లి గంగాధర్ లను సంప్రదించగా న్యాయవాది మర్రి పల్లి గంగాధర్ బాధితుల తో కలిసి రాజ్ కోట్ వెళ్లి అక్కడి అధికారులతో మాట్లాడి స్తంభింప చేసిన బ్యాంకు ఖాతాను తిరిగి ప్రారంభించుటకు ఆదేశాలు జారీ చేయించారు. బాధితులకు న్యాయం చేకూర్చిన న్యాయవాదులని పలువురు అభినందించారు. వీరు గతంలో కూడా కోరుట్ల పట్టణానికి చెందిన పత్రి శ్రీనివాస్ అనే వ్యాపారికి కూడా ఇటువంటి సమస్య ఎదురైతే దానిని కూడా పరిష్కరింపజేశారు. ఇంకా ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి తమ జీవితాలు ఛిద్రం కాకుండా ఉండడానికి న్యాయ పరంగా సూచనలు సలహాల పరంగా తమవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు ఎవరైనా బాధితులు వారిని సంప్రదించాలని న్యాయవాదులు వారి ఫోన్ నంబర్ లు వంగల శ్రీనివాస్ 9490667111 మర్రి పల్లి గంగాధర్ 9849010617 లలో సంప్రదించాలని సూచించారు

పిచ్చి మొక్కలు గుర్రపు డెక్క తో నిండిపోయిన కోరుట్ల మద్దుల చెరువు (మినీ ట్యాంక్ బండ్)

షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 05: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక నంది చౌక్ సమీపంలో గల మద్దుల చెరువులో నీటి వనరులు తగ్గిపోయి చెరువు మొత్తం పిచ్చి మొక్కలు (గుర్రపు డెక్క) ఆవహించి చెరువు అందవిహీనంగా ఉంది, ఈ చెరువులోని నీటి నిలువ తో చుట్టుప్రక్కల కాలనీలు గాంధీ రోడ్, మార్కెట్ రోడ్, చిన్న తోట వాడ,ఝాన్సీ రోడ్, ఐలాపూర్ రోడ్ లో గల పలు కాలనీల నీటి వనరులు ఈ మద్దుల చెరువు పై ఆధారపడి ఉన్నాయి, మరీ ముఖ్యంగా గాంధీ రోడ్ లో వేసవికాలం రాక ముందే నీటి ఇక్కట్లు మొదలవడం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది, ఈ చెరువు పై వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు కూడా ఉన్నాయి, అధికారులు ఇక నైనా స్పందించి మద్దుల చెరువులో గల పిచ్చి మొక్కలను మరియు పూడిక తీయించి,దానికి ఎస్సారెస్పీ నుండి కానీ ఇంకా ఏదైనా పైనుండి వచ్చే నీటిని చెరువులో నింపి నిలువ చేసి భూగర్భ జలాలను పెంచే విధంగా తక్షణమే చర్యలు చేపట్టి రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుట్ల పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

మెట్ పల్లి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి ఫిబ్రవరి 05 : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా పేద మధ్య తరగతి సామాన్య ప్రజల 12 లక్షల వరకు వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని శుభవార్త చెప్పిన కేంద్ర ప్రభుత్వం మరియు కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి 3 లక్షల నుండి 5 లక్షలకు పెంపు ఇలా పేద మధ్యతరగతి ప్రజలు సంతోష పడేలా ప్రవేశపెట్టినందుకు మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్ బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి చెట్లపెల్లి మీనా వెంకట్ రెడ్డి సుంకెటి విజయ్ మద్దెల లావణ్య రజిని వరలక్ష్మి బొడ్ల నగేష్ ముత్యం రెడ్డి జుంగుల అనిల్ గౌడ్ తోకల సత్యనారాయణ కొల్లేపు శ్రీనివాస్ పన్నాల రాఘవరెడ్డి కన్నూరి సాగర్ బొడ్ల ఆనంద్ జెట్టి రూపేష్ కళాల రాజిరెడ్డి సుంకే అశోక్ నరేందర్ భాస్కర్ భోగ దత్తు సాయి ప్రసాద్ హనుమాండ్లు భూమా రెడ్డి అంబాల జగన్ తదితరులు పాల్గొన్నారు

ముత్యం పేట మండల ప్రాథమిక పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ

షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 05: మండలంలోని ముత్యం పేట మండల ప్రాథమిక పాఠశాలలో బుధవారం మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ముత్యం పేట మండల ప్రాథమిక పాఠశాల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ముత్యం పేట పాఠశాల తరఫున క్యాలెండర్ చేయించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ ను అభినందించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో పాఠశాల విద్యార్థులతో పాటు సి ఆర్ పి తెడ్డు దేవరెడ్డి, ఉపాధ్యాయుడు జగన్మోహన్ పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లను కలిసిన సింగిరెడ్డి నరేష్ రెడ్డి



షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 05: తెలంగాణ ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బుధవారం బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లను హైదరాబాద్ లోని వారి వారి నివాసాల్లో వేరు వేరుగా మర్యాద పూర్వకంగా కలిసిన టీ పీసీసీ గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఈ సందర్భంగా మేడిపల్లి భీమారం మండలాల పత్రికా విలేఖరులతో ఫోన్ లో మాట్లాడుతూ ఈ మధ్యనే ఉమ్మడి మేడిపల్లి మండలానికి 2 కోట్ల 44 లక్షలు సిఆర్ఆర్ (ఎస్సిసి) మంజూరు చేసినందుకు ఇరువురిని కలిసి కృతజ్ఞతలు తెలిపానని తెలియజేశారు.

తొంబర్రావుపేట గ్రామ నివాసి బి ఆర్ సుదర్శన్ కు 2 లక్షల 50 వేల ఎల్వోసి మంజూరు



షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 05: జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం తొంబర్రావుపేట గ్రామానికి చెందిన బి.ఆర్ సుదర్శన్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలియజేయగా నే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందితో చర్చించి ప్రత్యేకమైన చికిత్స అందించాల్సిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు మంజూరు చేయించి నందుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ

షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 05: పెబ్బేరు పట్టణ మాజీ కౌన్సిలర్ సామాజిక కార్యకర్త అక్కమ్మ మనవరాలు పుట్టిన రోజు సందర్భంగా ఆమె ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సావిత్రిబాయి పూలే ఫోటో ఉన్న 66 పరీక్ష ప్యాడ్ లు,పంపిణీ చేశారు. విద్యార్థిని,విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అక్కమ్మ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయరాములు ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.